**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది: 11 నవంబర్, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

ఈ రోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము. – **జె.ప్రభాకర్**

**ఆర్యా,**

**విషయం : కృష్ణా జిల్లా గంపలగూడెం మండలం వినగడప కట్టలేరుపై ధ్వంసం అయిన బ్రిడ్జి స్థానంలో శాశ్వత హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ...**

కృష్ణా జిల్లా గంపలగూడెం మండలంలో గంపలగూడెం – చీమలపాడు రహదారి వినగడప కట్టలేరుపై గల బ్రిడ్జి 2018లో పడిన భారీ వర్షాలకు పాక్షికంగా ధ్వంసం అయింది. తాత్కాలిక మరమ్మత్తులు చేసి రాకపోకలు పునరుద్ధరించారు. 2020లో రెండు సార్లు వచ్చిన భారీవర్షాలు, వరదల వలన మిగిలిన బ్రిడ్జి కూడా పూర్తిగా కొట్టుకుపోయింది. రాకపోకలను పూర్తిగా నిషేధించారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు అదనంగా 20 కి.మీ. ప్రయాణం చేయవలసి వస్తోంది. గంపల గూడెం ప్రజలు ఉపాధి, విద్య, వైద్య అవసరాలకు నిత్యం విజయవాడ, మచిలీపట్నం, నూజివీడులకు ఈ బ్రిడ్జి పైనుండే రాకపోకలు సాగిస్తుంటారు. ఏరు అవతల గ్రామాల ప్రజలు (కనుమూరు, అనుముల్లంక, నారికింపాడు, వినగడప, కొత్తపల్లి) మండల కేంద్రం అయిన గంపలగూడెం రావాలన్నా, తెలంగాణా రాష్ట్ర సరిహద్దు గ్రామాలు విజయవాడ రావాలన్నా ఈ బ్రిడ్జి ఒక్కటే మార్గం. దీంతో ప్రజలు తీవ్ర వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారు. రోగులు, విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులపాలవుతున్నారు.

గంపలగూడెం మండలంలో ఏ కొద్ది వర్షం పడినా, తెలంగాణ గ్రామాల్లో వర్షాలు పడినా కట్టలేరుకు వరద వస్తుంది. తాత్కాలిక మరమ్మత్తులు ఎన్ని చేసినా ప్రయోజనం లేకుండా ఉంది.

కనుక ధ్వంసం అయిన బ్రిడ్జి స్థానంలో నూతన హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. వారి అభ్యర్ధనను పరిశీలించి శాశ్వత పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి